## లోక్ అదాలత్‌తో కక్షిదారులకు సత్వర న్యాయం

- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నాగరాజు



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

రామగిరి, జూన్ 8 : కక్షిదారులు రాజీ పడదగిన కేసులను సత్వరం పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టులో న్యాయ సేవాధికార సంస్థలు శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో తీర్పు వస్తే తిరిగి అప్పీల్ చేసుకోవడానికి అవకాశం ఉండదన్నారు. కక్షిదారులు చెల్లించిన కోర్టు ఫీజులను కూడా తిరిగి ఇస్తారన్నారు. లోక్ అదాలత్‌లో సివిల్ కేసులతోపాటు బ్యాంకు, రవాణా, వాహనాలు, మహిళలు, బాలలకు సంబంధించిన కేసులు పరిష్కరిస్తామన్నారు. పేదలకు ఉచిత న్యాయ సాయం కూడా అందించనున్నట్లు చెప్పారు. అనంతరం పలు కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి, పలు కోర్టుల న్యాయమూర్తులు సంపూర్ణ ఆనంద్, కె. కవిత, రోజా రమణి, శిరీష, సౌందర్య, ఏఎస్పీ రాములు నాయక్, డిఫెన్స్ న్యాయవాదులు నిమ్మల భీమార్జున్‌రెడ్డి, లెనిన్ బాబు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యార్థుల దినోత్సవం


ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిట్యాల, జూన్ 8 : స్థానిక భవిత కేంద్రంలో శనివారం ప్రత్యేక అవసరాలు గల పిల్లల దినోత్సవాన్ని నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దని, వారిని పాఠశాలల్లో చేర్పించి విద్యనందించాలని సూచించారు. ప్రత్యేక ఉపాధ్యాయురాలు ఆవుల గీత, జడ్పీహెచ్‌ఎస్, యూపీఎస్‌ల హెచ్‌ఎంలు కరుణాకర్‌రెడ్డి, భిక్షపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నారుల చికిత్సకు ఆర్థిక సాయం


బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

నకిరేకల్/వేములపల్లి, జూన్ 8 : వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన బొమ్మగాని నరేష్ గౌడ్-మానస దంపతులకు ఇటీవల పుట్టిన కవల పిల్లలు తక్కువ బరువుతో ఉండి ఊపిరితిత్తులు, గుండెతోపాటు ఇతర అవయవాల్లో సమస్యలు తలెత్తాయి. దాంతో వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ కొత్తపేటలోని పారామిత ఆస్పత్రిలో చేర్పించారు. నిరుపేదలైన తల్లిదండ్రులు చిన్నారుల చికిత్స కోసం ఆర్థిక సాయం కోసం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ నకిరేకల్ వారిని సంప్రదించారు. స్పందించిన ఫౌండేషన్ ప్రతినిధులు శనివారం ఆస్పత్రికి వెళ్లి రూ.20,200ను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కర్నాటి నరేశ్, కాసర్ల నరేశ్, మందుల శేఖర్ పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ నాయకుడు డేవిడ్‌కుమార్


మాట్లాడుతున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ రాష్ట్ర నాయకుడు డేవిడ్‌కుమార్

శాలిగౌరారం, జూన్ 8 : మండలంలోని వంగమర్తి, అర్వపల్లి మండలం జాజిరెడ్డిగూడెం గ్రామాల పరిధిలో ఉన్న మూసీ పరివాహక ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, దీనిని అరికట్టాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ రాష్ట్ర నాయకులు మండారి డేవిడ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మాదారం కలాన్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి రోజూ లారీల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుకను తోడేస్తుండడంతో మూసీలో నీరు అడుగంటుతున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు ఇందూరు సాగర్, గంట నాగయ్య, జ్వాల వెంకటేశ్వర్లు, శంకర్, సైదులు, వెంకటేశ్వర్లు, చారి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★బ్యాట్రి, సెల్ఫ్ మోటార్ ఆటో ఎలక్ట్రికల్ వర్క్ పని వచ్చినవారు కావలెను. పురుషులు మాత్రమే.
Ph: 9849727105. NT-333877

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


మిర్యాలగూడ : బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ/దామరచర్ల, జూన్ 8: ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, దీనిపై ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్‌ఎస్ బకల్‌వాడీ పాఠశాల, దామరచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన బడిబాట క్యాక్రమంలో ఆయన పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సంవత్సరం పదో తరగతి విద్యార్థులు సాధించిన ఫలితాలు, ప్రభుత్వం పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చూడాలన్నారు. ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి ప్రతి పాఠశాలలో తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో బాలికల ఉన్నత పాఠశాలలో మట్టి పోయించి చదును చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, ధర్మానాయక్, కరుణాకర్‌రెడ్డి, కస్తూరి ప్రభాకర్, లావూరి రవి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, చలపతిరావు, ధీరావత్ రవితేజ, కుర్ర నాగునాయక్ దామరచర్లలో ఎంపీపీ నందిని, ఎంపీడీఓ మూర్తి, ఎంఈఓ బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య**

చిట్యాల : ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య అందుతుందని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం చిట్యాలలో జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులతో పాటు సకల వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించటం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వసతులను వినియోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అండాలు, పీఎస్ హెచ్‌ఎం భిక్షపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి**

నకిరేకల్, జూన్ 8 : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం వంటల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం పాలెం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య, ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పుస్తకాలు, యూనిఫాం వంటి వాటి గురించి తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహమూర్తి, సీహెచ్. నర్సయ్య, సుష్మ, యాదమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ తాటిపాముల ఉమ పాల్గొన్నారు.

- త్రిపురారం : మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమ్మడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం మాటూరు, చౌళ్లతండాలో, చెన్నాయిపాలెంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న చదువు, సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- మాడ్గులపల్లి : మండలంలోని మాడ్గులపల్లి, దాచారం, కుక్కడం, కొత్తగూడెం గ్రామాల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సీహెచ్.వెంకటమ్మ పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర కాలనీలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో అనుముల ఎంఈఓ బాలూనాయక్ పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులపై తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు చంద్రుడునాయక్, లోక్యానాయక్, నిర్మల, మంచుకంటి మధు, శ్రీను ఉన్నారు.


చిట్యాల : బడిబాట కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెంకట్‌రెడ్డి


నకిరేకల్: పాలెం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు

## గ్లోబల్ రైస్ సెమినార్‌కు కేవీకే శాస్త్రవేత్తలు



గ్లోబల్ రైస్ సమ్మేళనంలో పాల్గొన్న కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు

త్రిపురారం, జూన్ 8: హైదరాబాద్ తాజ్ కృష్ణాలో శనివారం జరిగిన గ్లోబల్ రైస్ సమ్మేళనంలో కేవీకే శాస్త్రవేత్తలు, పలువురు రైతులు పాల్గొన్నట్లు కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్‌రావు తెలిపారు. సమ్మేళనానికి వివిధ దేశాల నుంచి రైతు ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో పాటు రైతులు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. మన దేశంతో పాటు ఇతర దేశాల్లో పండిస్తున్న వరి రకాలు, హైబ్రిడ్ వరి ఉత్పత్తి, వరిలో పోషకాల అభివృద్ధి, వరి ఎగుమతి గురించి రైతులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు.

సమ్మేళనంలో పాల్గొన్న వారిలో కేవీకే పరిధిలోని రైతులు సోమయ్య, వీరభద్రరావు, చిరంజీవి, బాషా, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## సాయి ఆలయంలో లక్ష్మీనర్సింహ హోమం


సాయి ఆలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

మాల్, జూన్ 8 : చింతపల్లి మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం లక్ష్మీనర్సింహ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఘంటారాధనలు, సాయి కృష్ణ గోకులంలో లక్ష్మీ కామధేను హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. నల్లగొండతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, కోశాధికారి వూరె కృష్ణయ్య పాల్గొన్నారు.

**మంత్రి జూపల్లి పూజలు**

రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ వెళ్తూ చింతపల్లి సాయి బాబా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.

## మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే జైవీర్ పరామర్శ


మల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

గుర్రంపోడ్, జూన్ 8: మండలంలోని చేపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కట్టెబోయిన విజయ్ తల్లి మల్లమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి శనివారం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జడ్పీటీసీ గాలి సరితారవికుమార్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రావులపాటి భాస్కర్, నాయకులు, మాజీ సర్పంచులు ఉన్నారు.

## విద్యుదాఘాతంతో బర్రెల మృత్యువాత

శాలిగౌరారం, జూన్ 8 : మేతకు వెళ్లిన రెండు బర్రెలు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శాలిగౌరారంలోని మార్కెట్ కాలనీకి చెందిన బొడ్డు నాగరాజుకు చెందిన రెండు బర్రెలను గ్రామ శివారులో మేతకు వదిలిపెట్టాడు. శుక్రవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెడిపడ్డాయి. బర్రెలు గడ్డి మేస్తూ తీగలకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాయి. బర్రెల విలువ సుమారు రూ.50 వేలకు పైనే ఉంటుందని బాధిత రైతు తెలిపాడు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే బర్రెలు మృతి చెందాయని, తనకు నష్టపరిహారం చెల్లించాలని అతను డిమాండ్ చేశాడు.

**డొంకతండాలో రెండు గేదెలు**

త్రిపురారం : మండలంలోని డొంకతండా గ్రామపంచాయతీ పరిధిలోని హర్జాతండాలోకు చెందిన ధనావత్ మంగ్యా, ధనావత్ తుల్సాకు చెందిన బర్రెలను మేత కోసం వదిలిపెట్టారు. బర్రెలు తుంగపాడు వాగు వద్ద గడ్డి మేస్తున్న సమయంలో పంట పొలాలకు నీటిని అందించేందుకు రైతులు ఏర్పాటు చేసుకున్న మోటర్లకు సంబంధించిన విద్యుత్ తీగ తెగి కిందపడి ఉండగా బర్రెలకు తగిలింది. విద్యుదాఘాతంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. ఒక్కో బర్రె ఖరీదు రూ.90వేలు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

## నకిలీ ధ్రువపత్రాలతో క్రెడిట్ కార్డులు



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, క్రెడిట్ కార్డులు

- వాటితో బ్యాంకు రుణాలు పొందుతున్న ముఠా అరెస్ట్
- రూ.1.32లక్షల నగదు, 44 సెల్‌ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం

నీలగిరి, జూన్ 8 : అమాయక ప్రజల నుంచి ఆధార్‌కార్డులు సేకరించి వాటి అడ్రస్‌లు మార్చి, వారి పేరుతో బ్యాంక్ ఖాతాలు తెరిచి, క్రెడిట్ కార్డులు తీసుకొని రుణాలు పొందుతున్న ముగ్గురు నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. వారి నుంచి రూ. 1,32,600 నగదు, 27 ఆధార్ కార్డులు, 44 సెల్ ఫోన్లు, రెండు కార్లు, 83 పాన్ కార్డులు, 18 సిమ్ కార్డులు, 92 క్రెడిట్ కార్డులు, 64 రబ్బరు స్టాంపులు, మూడు ల్యాప్‌టాప్‌లు, ఒక కలర్ ప్రింటర్, 9 బోగస్ సంస్థల పత్రాలు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. కట్టంగూర్ మండలం కురుమర్తి గ్రామానికి చెందిన కాశమల్ల క్రాంతి కుమార్ ఎంబీఏ చదివి హైదరాబాద్‌లో సొంతంగా సాఫ్ట్‌వేర్ కంపనీ పెట్టి కొంత కాలం నిర్వహించాడు. అందులో నష్టాలు రావడంతో దానిని మూసేశాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గతంలో తన వద్ద పని చేసిన శిలువేరు సతీశ్‌తో కలిసి ప్లాన్ రూపొందించాడు. నల్లగొండ పట్టణానికి చెందిన తన బాబాయ్ కాశమల్ల నాగరాజు వద్దకు వెళ్లి ఆయనకు తెలిసిన, చదువురాని కొంతమంది నుంచి ఆధార్ కార్డులు తీసుకొచ్చి ఇస్తే కొంత నగదు ఇస్తానని చెప్పాడు. దాంతో నాగరాజు తనకు తెలిసిన వారి ఆధార్ కార్డులు సేకరించి క్రాంతికుమార్‌కు ఇచ్చాడు. క్రాంతి కుమార్, సతీశ్ ఆ ఆధార్ కార్డుల్లోని అడ్రస్‌లను ఫొటోషాప్‌లో మార్చి వాటితో పాన్‌కార్డులు, సిమ్ కార్డులు తీసుకున్నారు. అవే కార్డులతో తాము ఏర్పాటు చేసిన బోగస్ కంపెనీల్లో వారిని ఉద్యోగులుగా చూపుతూ వివిధ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి, పాస్ పుస్తకాలు, చెక్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు తీసుకున్నారు. వారి ఖాతాల్లో నగదు వేయడం, తీయడం చేస్తూ సిబిల్ స్కోర్ పెంచారు. ఈ స్కోరు ఆధారంగా వారి పేరుతోనే వివిధ బ్యాంకుల్లో క్రెడిట్ కార్డులు, రుణాలు తీసుకున్నారు. అట్టి రుణాలను తిరిగి బ్యాంకులకు చెల్లించకుండా జల్సాలకు, వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారు. ఈ విషయమై బాధితుల్లో ఒకరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులను పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎవరు కూడా తమ వ్యక్తిగత ఆధారాలు ఇతరులకు ఇవ్వవద్దని సూచించారు.

## శిథిలావస్థలో ట్యాంకులు

- వర్షాకాలంలో పొంచి ఉన్న ప్రమాదం
- భయాందోళనలో ప్రజలు


మునుకుంట్ల స్కూల్ సమీపంలో శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకు


పరడ గ్రామ శివారులో దెబ్బతిన్న కల్వర్టు

కట్టంగూర్, జూన్ 8 : మండలంలోని పరడ, మునుకుంట్ల గ్రామాల్లో నీటి ట్యాంకులు, కల్వర్టులు శిథిలావస్థకు చేరడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఏ క్షణంలో కూలి మీద పడతాయోనని ఆందోళన చెందుతున్నారు.

**కూలితే ప్రమాదం**

మండలంలోని మునుకుంట్ల ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ఏ క్షణంలోనైనా కూలేందుకు సిద్ధంగా ఉన్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. పాఠశాల సమీపంలో సుమారు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన మినీ ట్యాంకు వద్దకు విద్యార్థులు వెళ్లి ఆడుకుంటుంటారు.

ఆ సమయంలో ట్యాంకు కూలిపోతే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. నీళ్ల ట్యాంకును కూల్చివేయాలని సంబంధిత అధికారులకు పలు మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పరడలో కల్వర్టు**

మండలంలోని పరడ గ్రామ శివారులోని చెరువు అలుగు వద్ద రహదారిపై గతంలో నిర్మించిన కల్వర్టు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. గతంలో కురిసిన వర్షాలు, వరదలకు కల్వర్టుపై ఇరువైపులా ఉన్న సైడ్‌వాల్ తెగిపోయింది. నీటి ప్రవాహనికి కల్వర్టు సైతం కోతకు గురై.. పెద్ద పెద్ద రాళ్లు సైతం కొట్టుకుపోయాయి. నాటి నుంచి నేటి వరకు అధికారులు కనీసం మరమ్మతులు కూడా చేపట్టక పోవడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కల్వర్టుపై ఒక వాహనం వెళ్లే సమయంలో మరో వాహనం ఎదురుగా వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

రాత్రి సమయంలో వాహన దారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తోంది. అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## మైనార్టీ ఉద్యోగుల సదస్సు


సదస్సులో పాల్గొన్న మైనార్టీ నాయకులు

నీలగిరి, జూన్ 8 : నల్లగొండలోని టీఎన్‌జీఓ భవనంలో శనివారం ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత మహ్మద్ అబ్దుల్ రషీద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని సంఘం నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్, జనరల్ సెక్రటరీ మాజిద్ హుస్సేన్, సెక్రటరీ ఆజమ్, జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, జనరల్ సెక్రటరీ మహ్మద్ అబ్దుల్ నజీర్, నాయకులు అబ్దుల్ జబ్బార్, అబ్దుల్ జాఫర్, అబ్దుల్ ఖదీర్, బషీర్ బేగ్, మత పెద్దలు బషీరొద్దీన్, షాబొద్దీన్ హాష్మి, అహ్మద్ కలీం, కౌన్సిలర్ బషీరుద్దీన్, మాతంగి సత్యనారాయణ, ఇంతియాజ్ అలీ, డాక్టర్ జానిమియా, హాషం, జాఫర్, చాంద్ పాషా, డాక్టర్ ఏఏ ఖాన్, అబ్దుల్ బారి పాల్గొన్నారు.

**NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE**
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204

**WALK-IN INTERVIEW**

**Teachers** for **Social Studies (High School), English (Middle & High School) – B.Ed Graduates** in relevant subjects having minimum of 2 years' experience in a reputed School.

Candidates meeting the above criteria may **walk-in** for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 10th & 11th June 2024 (Monday & Tuesday)** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.
Contact No: +91 9490436818 or +91 7997991494.